# ప్రజహిత యాత్రలో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తలపెట్టిన ప్రజహిత యాత్రలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్, ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సంజయ్‌తో గ్రామ గ్రామనా తిరుగుతూ ప్రజలకు బిజెపి మోడీ పదేళ్లలో సాధించిన విజయాలు, సంక్షేమ పథకాలు వివరిస్తూ అనంతరం వారు మాట్లాడుతు ధన్ పాల్ మాట్లాడుతూ కార్యకర్తల్లో కనపడుతున్న జోష్ చుస్తే సంజయ్ గెలిచిన తరువాత మనం చేసుకునే విజయోత్సవం రోజు అందరూ కలిసి చేసుకునే సంబరంలా కనపడుతుందని జాతీయవాద సిద్దాంతం కోసం ఇదే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక మంది అమరులు కావడం జరిగిందని జమ్మికుంటలో సమ్మిరెడ్డి అన్న, జగిత్యాలలో రామన్న,గోపన్న, ముదిగంటి జితేందర్ రెడ్డి అన్న, మెట్ పల్లిలో మధుసూదన్ గౌడ్ అన్న ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది అమరులు ఉన్నారని అటువంటి వీరులకు జన్మనిచ్చింది ఈ కరీంనగర్ గడ్డ అని" ఇంకోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వంపై మల్లోకసారి కరీంనగర్ గడ్డపై బిజెపి జెండా" అనే నినాదం తో మనము అందరము పనిచేయాలని అక్కడ మోడీ చార్ సౌ పక్కా అంటున్నారు , తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, BRSకు దక్కా ఇవ్వడ్డం పక్కా అంటున్నారని పార్లిమెంట్ ఉన్న నా అన్న దమ్ములకు , అక్కా చెల్లెలకు ,అమ్మ ,అయ్యలకు ఒకటే మనవి చేసారు గత పది సంవత్సరాలుగా దేశంలో అవినీతి మచ్చ లేని ప్రభుత్వాన్ని మోడీ నడుపుతున్నారని,రైతులకు ఏడాదికి అరు వేల రూపాయలు ఇస్తున్నాడని,సబ్సిడి కింద యూరియా బస్తాలు ఇస్తున్నాడని,పాడికి గిట్టుబాటు ధర పెంచాడని,కరోనా కాలం నుండి ఉచ్చితంగా రేషన్ ఇస్తున్నాడని,కరోనా సమయంలో 140 కోట్ల మంది ప్రజలకు ఉచ్చితంగా టీకాలు వేయించాడని,కోట్లాది మందికి స్వచ్ఛ భారత్ పథకం కింద మరుగుదొడ్లు కట్టించాడని, మహిళలకు ఉచ్చితంగా గ్యాస్ సిలిండర్లు అందించారని,మేకిన్ ఇండియా పేరుతో స్వదేశీ ఉత్పత్తిని పెంపొందించి దేశంలో ఉండే కోట్లాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని,ముద్ర రుణాల పేరుతో వేల కోట్ల రూపాయలు అందించి గ్రామీణ పరిశ్రమలకు చేయూత అందించారని అగ్రదేశాలుగా పేరు పొందిన అమెరికా ,చైనా, రష్యా వంటి దేశాలకు ఏమాత్రం తీసిపోకుండా భారత దేశ రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేశారని, పదవ స్థానంలో ఉన్న భారత ఆర్థికస్థితిని మెరుగు పరిచి నేడు ఐదవ స్థానంలో నిలబెట్టాడని,హిందువుల చిరకాల కోరిక రామామందిర నిర్మాణం పూర్తి చేశారని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక విధాలుగా దేశం గత పదేళ్ళలో అభివృద్ధి సాధించిందని అయ్యినప్పట్టికి ఇంకా మనము సాధించవలసిన విజయాలు అనేకం ఉన్నాయని, వీటన్నింటినీ సాధించి భారత్ విశ్వాగురువుగా ఎదగాలి అంటే భారతీయ జనతా పార్టీ మల్లోక్కసారి దేశంలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కాబట్టి ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించండని, గడచిన పదేళ్లలో దేశంలో ఒక్క బాంబు పేలుళ్ల జరగలేదని, సైనికులపై దాడులు ఆగిపోయాయని, ప్రభుత్వంలో అవినీతికి అవకాశం ఇవ్వలేదని,ఇటువంటి నిజాయితీ పరుడైన, శత్రు దేశలగుడెలను గడ గడ లాడించే మోడీ మళ్ళీ ప్రధాన మంత్రి కావాలని,మన కరీంనగర్ ఛత్రపతి అయిన బండి సంజయ్ ఎంపీగా గెలుపించాలన్నారు.



# మేడారంలో భక్త జన సందోహం

## వనదేవతల దర్శనానికి 10 లక్షల మందికి పైగా భక్తుల రాక

ములుగు, ఫిబ్రవరి 11: మేడారం జాతర ఇంకా ప్రారంభం కాకముందే వనదేవతల దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు జాతర జరగనుంది. 2 నెలల ముందు నుంచే భక్తుల రాక మొదలవ్వగా.. జాతర సమీపిస్తుండడంతో తాకిడి రోజురోజుకి పెరిగిపోతోంది. ఆదివారం 10 లక్షల మందికిపైగా భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో వ్యాపారాలు చేసుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. ములుగు మండలం జాకారం-భూపాల్‌నగర్ స్టేజీ మధ్య జరుగుతున్న రహదారి విస్తరణ పనుల వల్ల ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఆదివారం సాయంత్రం ఓ లారీ గుంతలో దిగబడడంతో దాదాపు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రాకపోకలను క్రమబద్ధీకరించారు.

### 23న సీఎం రేవంత్‌రెడ్డి రాక...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న మేడారం జాతరకు వచ్చి సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటారని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. వనదేవతలను ఆదివారం దర్శించుకున్న మంత్రి సీతక్క జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కోటిన్నర మందికి పైగా భక్తులు జాతరకు వచ్చే అవకాశం ఉండడంతో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రపతి, గవర్నర్‌ను కూడా ఆహ్వానించామని వారు కూడా వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతకు ముందు ఏటూరునాగారం మండలంలో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

# పోగుల రాజేషం కిడ్నాపా? అరెస్టా....

## పౌర హక్కుల సంఘం నాయకుని కిడ్నాప్‌ను ఖండిస్తున్నాం



రేచపల్లి గ్రామ నివాసి
పోగుల రాజేషం

జగిత్యాల, ఫిబ్రవరి 11 (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం లోని రేచపల్లి గ్రామానికి చెందిన స్థానిక పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ కోశాధికారిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేయడాన్ని ఖండిస్తున్నామని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి మీడియాకు తెలిపారు. పోగుల రాజేషం కుటుంబ సభ్యులతో పౌర హక్కుల సంఘం నాయకులు జగిత్యాల డీఎస్పీని కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోగుల రాజేషంను గుర్తు తెలియని వ్యక్తులు రెండు కార్లలో వచ్చి బలవంతంగా కారులో తీసుకుని పోతుండగా అతని భార్య మల్లీశ్వరి, అతని కోడుకు శ్రీను అడ్డగించగా.. సారంగపూర్ పోలీస్ స్టేషన్ నకు తీసుకపోతున్నామంటూ కోంత దూరం తీసుక పోయిన తర్వాత రాజేషం భార్యను కార్ లో నుండి నేట్టి వేసి వెళ్లారని వారు తెలిపారు. దీంతో భయ భ్రాంతులకు గురైన రాజేషం కుటుంబ సభ్యులతో పాటు, పౌర హక్కుల సంఘం నేతలు జగిత్యాల డీఎస్పీ, సారంగపూర్ ఎస్సై లని సంప్రదిస్తే చత్తీస్ ఘఢ్ రాష్ట్రం, దంతె వాడ జిల్లా, గీదం పోలీస్ స్టేషన్ యందు రాజేషం పైన కేసు ఉందని చెప్పి అక్కడకు తీసుకెళుతున్నారని చెప్పడం జరిగిందని వారు అన్నారు. కేసు ఉంటే కుటుంబ సభ్యులకు, రాజేషంకు ఎలాంటి సమాచారాన్ని కానీ నోటీసులను కానీ ఇవ్వకుండా బలవంతంగా కోట్టి రాజేషంను కిడ్నాప్ చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ సంఘటన పైన పౌర హక్కుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు ప్రోఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఫోన్ ద్వారా జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను ఫోన్ ద్వారా సంప్రధిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చోరవ తీసుకోని రాజేషం అక్రమ నిర్బంధం నుంచి విడుదల చేయించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రశ్నించే గోంతుకలుగా ఉన్న పౌర హక్కుల కార్య కర్తలు, రచయితలు, జర్నలిస్టులు, మేధావులను బీజేపీ పాలిత కేంద్ర ప్రభుత్వం, ఛత్తీస్ ఘఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేస్తున్నారని దీని ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని దెబ్బ తీసే కుట్రగా జరుగుతున్నదని వారు అనుమానం వ్యక్తం చేశారు. పోగుల రాజేషం భార్య మాట్లాడుతూ.. తన భర్త ఎక్కడ ఉన్నాడనే విషయం తెలియకుండా ఉందని, ఆయనకు ఎలాంటి ప్రాణ హాని తల పెట్టకుండా చూడాలని వారిని వేడుకుంది. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నేతలు పుల్ల సుచరిత, నార వినోద్, గడ్డం సంజీవ్ కుమార్, కడ రాజన్న, మోట పలుకుల వెంకట్, పోగుల రాజేషం కోడుకు శ్రీను, ఆయన భార్య మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర ఛాంపియన్స్‌గా మెదక్ జిల్లా జట్టు



మెదక్ వాయిస్ టుడే ఫిబ్రవరి 11 ప్రతినిధి:- ఈ నెల 10 వ తేదీ నుండి 11 వరకు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో జరిగిన 9వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లా బాలుర జట్టు బంగారు పథకాన్ని సాధించింది. ఛాంపియన్షిప్ లో మొదటి నుండి దూకుడుగా ఆడిన మెదక్ జిల్లా జట్టు ఫైనల్ లో ఆది నుండి ఆధిపత్యాన్ని ప్రదర్శించి ఆతిథ్య జట్టు హనుమకొండ ని 11-06 తేడా తో ఓడించి బంగారు పతకాన్ని సాధించింది. ఛాంపియన్షిప్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన మెదక్ క్రీడాకారుడు తరుణ్ కి ఉత్తమ పిచర్ గా ఎంపికయ్యాడు. ముగింపు సమావేశానికి ధర్మసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు ,తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ సాంబశివరావు గావు ముఖ్య అతిథి గా హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శోభన్ బాబు ,అభిషేక్ గౌడ్ ,,ప్రధాన కార్యదర్శి కాసాల నవీన్ కుమార్ ,వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కార్యదర్శులు,క్రీడాకారులు,కోచ్ లు పాల్గొన్నారు. బంగారు పతకం సాధించిన జిల్లా బాలుర జట్టు కు జిల్లా అధ్యక్షులు కొడిప్యాక నారాయణ గుప్త ,ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ శర్మ,కోశాధికారి గోవర్ధన్ గౌడ్ అభినందించారు.

# బడుగు బలహీన వర్గాల కోసం పోరాడే ఏకైక పార్టీ అమ్ ఆద్మీ పార్టీ




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 11 నిర్మల్: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని (CYSS) కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. -అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% మాత్రమే కేటాయించింది. అంటే విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది ఇది చాలా తక్కువ గత విద్యారంగ బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 1.31% మాత్రమే పెంచారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని చాత్ర యువ సంఘర్ష సమితి (CYSS) భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పిన కేటాయించింది 500 కోట్ల రూపాయలు మాత్రమే, 500 కోట్లతో ఎలా వీటిని నిర్వహిస్తారని (CYSS) ప్రశ్నిస్తుంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు ,మహిళ యూనివర్శిటీఅభివృద్ధి కోసం నిధులు నిర్వహణ, బాసర ఐఐఐటి అభివృద్ధి, అలాగే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ,అగ్రికల్చర్ యూనివర్శిటీ,వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు.

# బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

## సర్వే సంస్థలతో కేసీఆర్ దుష్ప్రచారం

## బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్.. బీఆర్ఎస్ మిలాఖత్: బండి సంజయ్

## 20 నుంచి విజయ సంకల్ప యాత్రలు

## బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ: కిషన్‌రెడ్డి

## మేడిగడ్డకు మా ఎమ్మెల్యేలు వెళ్లరు: లక్ష్మణ్




సిరిసిల్ల/జగిత్యాల/హైదరాబాద్, ఫిబ్రవరి 11 : శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టిన బీఆర్ఎసతో పొత్తు ఎందుకు పెట్టుకుంటామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని.. కాంగ్రెస్, బీఆర్ఎసను ఓడిస్తుందని తెలిపారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి, చందుర్తి మండలాల్లో.. జగిత్యాల జిల్లా కథలాపూర్‌మండలం సిరికొండ, దూలూరు, దుంపెట, తాండ్ర్యాల, అంబారిపేట, కలికోట గ్రామాల్లో సంజయ్ రెండో రోజు ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయంటూ కేసీఆర్ కొన్ని సర్వే సంస్థల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారీగా కలిసి పనిచేస్తున్నాయని, గత ఎన్నికల్లోనూ బీజేపీని దెబ్బతీసేందుకు అలాంటి దుష్ప్రచారం చేశాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలో ఉండబోతోందని సర్వేలు చెబుతున్నాయన్నారు. బడ్జెట్ కేటాయింపులతో కాంగ్రెస్ అసలు స్వరూపం బయటపడిందని, హామీల పేరుతో మోసం చేసి అధికారం చేపట్టినట్లు ప్రజలకు అర్థమైందని అన్నారు. కాంగ్రెసకు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలకు ఎన్ని నిధులు అవసరమవుతాయో చెప్పాలని.. బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం ఇవ్వాలని సంజయ్ డిమాండ్ చేశారు.

### 20 నుంచి విజయ సంకల్ప యాత్రలు

మోదీ మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్న వారిని కలుసుకునేందుకు ఈ నెల 20 నుంచి విజయ సంకల్ప యాత్రలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో మార్చి 1 వరకు ఈ యాత్రలు కొనసాగుతాయని చెప్పారు. ప్రతీ రోజు 2-3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్రలు కొనసాగేలా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో రోడ్ షోలు ఉంటాయని తెలిపారు. మోదీకి ఎదురు నిలిచే శక్తి ఏ కూటమికీ లేదని స్పష్టం చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో కలిసి కిషన్‌రెడ్డి విజయ సంకల్ప యాత్రల పోస్టర్‌ను ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల్లో 17 పార్లమెంటు స్థానాల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఖమ్మం, నల్లగొండ, హైదరాబాద్ స్థానాలతో పాటు మెజారిటీ సీట్లు గెలుచుకోబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని ఐదు పార్లమెంటు క్లస్టర్లలో విజయ సంకల్ప యాత్రలు కొనసాగనున్నాయి. కొమురం భీం యాత్ర, శాతవాహన యాత్ర, కాకతీయ యాత్ర, భాగ్యనగర యాత్ర, కృష్ణమ్మ యాత్రలు మార్చి 1న భాగ్యనగరంలో కలిసే విధంగా రూట్‌మ్యాప్ రూపొందించారు.

### మేడిగడ్డకు మా ఎమ్మెల్యేలు వెళ్లరు

రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ సందర్శనకు ఆహ్వానిస్తే తమ పార్టీ ఎమ్మెల్యేలు వెళ్లబోరని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము ఈ ప్రాజెక్టు వద్దకు ఎప్పుడో వెళ్లి వచ్చామని, మేడిగడ్డ కుంగిన ఘటనపై ఫోటోలు, వీడియోలు కూడా వచ్చాయని.. అక్కడ ఒక కొత్తగా చూసేదేముందని ప్రశ్నించారు.